

అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

## రామాలయంలో ప్రత్యేక పూజలు

మరిపెడ, నవంబర్ 4: మున్సిపల్ కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శనివారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించకొని నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ అర్చకుడు సముద్రాల శ్రీమన్నారాయణాచార్యుల ఆధ్వర్యంలో మూలమూర్తులకు పంచామృతాభిషేకం చేశారు. అనంతరం బోనగిరి సత్యనారాయణ ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా పఠించారు. ఈ కార్యక్రమంలో ఎర్రమళ్ల శ్రీనివాస్, వుల్లి శ్రీను, వెంపటి బుచ్చిరామయ్య, గొండ్రాల సీతారామయ్య, వెంపటి కృష్ణమూర్తి, గర్రెపల్లి రామకృష్ణయ్య, వెంకన్న, పువ్వాడ నర్సయ్య, వర్మరెడ్డి వెంకట నర్సింహారెడ్డి, పర్వతం చంద్రశేఖర్, శ్రీరామకృష్ణ, కొండ్లె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నవీన్‌రావు పరామర్శ



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నవీన్‌రావు

మరిపెడ, నవంబర్ 4: మున్సిపల్ కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త షేక్ జానీమియా శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు జానీమియా మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీలో చురుగ్గా వ్యవహరించే జానీమియా మృతి విచారకరమన్నారు. ఆయన వెంట ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మక్సూద్, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ట్రాన్స్‌కో ఎస్‌ఈ నరేశ్

మరిపెడ, నవంబర్ 4: గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల్లో వాణిజ్య కేంద్రాల వారికి మెరుగైన విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ సిబ్బందికి ట్రాన్స్‌కో జిల్లా ఎస్‌ఈ నరేశ్ ఆదేశించారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో నెల్లికుదురు, మరిపెడ ట్రాన్స్‌కో సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సిబ్బంది పర్యటించాలని, విద్యుత్ చౌర్యం లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతినెలా నిర్ణీత కరెంట్ బిల్లులను సకాలంలో వసూలు చేయాలని, విద్యుత్ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న విద్యుత్‌పై అవగాహన కల్పించాలన్నారు. నాయీబ్రాహ్మణులు, రజకులకు రాయితీ విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం చేయొద్దని, అంతరాయం కలిగించే చెట్టు కొమ్మలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. వినియోగదారులకు పారదర్శక సేవలు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ మధుసూదన్, సునీత, లోక్‌నాథ్‌రెడ్డి, రాధిక, తిరుపతి, శ్రీధర్, పాపిరెడ్డి మరిపెడ, నెల్లికుదురు, చిన్నగూడూరు, నర్సింహులపేట, దంతాలపల్లి విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపాలి

బయ్యారం, నవంబర్ 3 : పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపాలిని జిల్లా డిప్యూటీ డైరెక్టర్ (TW) ఎర్రయ్య అన్నారు. శనివారం మండలంలోని ఇర్సులాపురంలోని ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి అన్ని సబ్జెక్టుల వారీగా సిలబస్, మెనూ, ఆరోగ్యం, ప్రభుత్వపరంగా వారికి అందించిన అన్ని సదుపాయాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తపరిచారు. అదేవిధంగా వారు పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలో బాగా, చదివి 100 ఉత్తీర్ణులు కావాల్సిందిగా విద్యార్థులకు సూచించారు. పదో తరగతి ఫలితాల్లో ప్రతి ప్రసాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని అధ్యాపకులకు సూచించారు. హెచ్‌ఎం కోటయ్య, బీ బాబు ఉన్నారు.

# రైతాంగ ప్రభుత్వానికి అండగా నిలుద్దాం

**డీసీసీబీ డైరక్టర్ యాదగిరిరెడ్డి**



ప్రజలకు మ్యానిఫెస్టోపై వివరిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ యాదగిరి రెడ్డి

మరిపెడ, నవంబర్ 4 : తెలంగాణలో సాగురంగానికి పునర్జీవం పోసిన సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావాల్సినవసరం రైతాంగంపై ఉందని డీసీసీబీ డైరక్టర్ చాపాల యాదగిరి రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఉమ్మడి తాళ్ల ఊకల్ గ్రామంలో ఆయన సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేయనున్న ఎన్నికల మ్యానిఫెస్టోపై విస్తృత ప్రచారం చేశారు. కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సమృద్ధిగా సాగునీళ్లు, 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు పథకం ద్వారా పంట పెట్టుబడులు అందజేస్తున్న ఘనత దేశంలోనే సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సాగరంగతో పాటు కులవృత్తిదారుల సంక్షేమంతో పల్లెలు పునర్జీవం పోసుకుంటున్నట్లు పేర్కొన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో 65వేల మంది రైతులకు రూ.180 కోట్ల పంట పెట్టుబడులు అందుతున్నట్లు పేర్కొన్నారు. వివిధ కార



మరిపెడ : తండాధర్మారంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎంపీపీ అరుణ

ణాలతో మృతి చెందిన 2 వేల మంది రైతు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ.100 కోట్లు రైతుబీమా బాధిత కుటుంబానికి అందిందన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ కారు గుర్తుకు తమ ఓటువేసి భారీ మెజార్టీ గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే అంధకారం నెలకొంటుందని తెలిపారు.

**ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే ముమ్మర ప్రగతి : ఎంపీపీ**

మరిపెడ: అనునిత్యం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే డోర్నకల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ గుగులోత్ అరుణారాంబాబు అన్నారు. శనివారం మండలంలోని తండాధర్మారం గ్రామాల్లో ఆమె ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపును కాంక్షిస్తూ విస్తృతమైన ప్రచారం చేశారు. సీఎంక కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇంటింటికీ సన్నబియ్యం, రూ.400లకే వంట గ్యాస్. రూ.5016 ఆసరా, దివ్యాంగులకు రూ.6016తో పాటు గృహిణులకు రూ.3వేలు, రైతుబంధు రూ.16వేలు, ఇంటింటికీ సీఎం కేసీఆర్ బీమాతో రూ.5 లక్షలు, రూ.15లక్షలతో ఆరోగ్య శ్రీ సేవలను అందించనుందన్నారు. బంగారు తెలంగాణ సాధన లక్ష్యంగా ప్రతిపౌరుడు చైతన్యంతో కారుగుర్తుకు ఓటేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, గుగులోత్ రాంబాబు నాయక్, బిక్కునాయక్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

**మూడోసారి కేసీఆరే సీఎం**

దంతాలపల్లి, నవంబర్ 4: సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వస్తుందని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ధర్మరాపు వేణు అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలుపించాలని కోరుతూ శనివారం దంతాలపల్లి మండల కేంద్రంలోని ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ రెడ్యానాయక్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ వీ మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు నూకల గౌతమ్‌రెడ్డి, కొమ్మినేని రవీందర్, యూత్ మండలాధ్యక్షుడు వీరబోయిన కిశోర్‌కుమార్, మండల ప్రధానకార్యదర్శి గుండగాని యాకన్న, నాగిరెడ్డి వెంకట్‌రెడ్డి, గడ్డం వెంకన్న, నెమ్మది వెంకన్న పాల్గొన్నారు .



దంతాలపల్లి: ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# నాడు నీరు లేక.. నేడు పంటలతో కళ కళ



పెద్దనాగారం వద్ద కాలువలో ప్రవాహిస్తున్న ఎస్సారెస్పీ నీరు

నర్సింహులపేట, నవంబర్ 4 : రాష్ట్రం రాక ముందు సాగు నీరు లేక పంట పొలాలు కాపాడుకునేందుకు నవంబర్‌లో బోర్లువేసుకుంటూ.. బావులు తీసుకుంటూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు.. వేసిన పంటలు నీళ్లు లేక, కరెంట్ రాక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మేలో సైతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాళేశ్వరం జలాలు కాల్వల నిండా నీరు వస్తుండంతో చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చి చేరింది. దీనికి తోడు ఆకేరు, పాలేరు వాగుల్లో నీరు నిండుగా ప్రవహిస్తున్నది. కొమ్ములవంచ, జయపురం, కౌసల్యాదేవిపల్లి, ముంగిముడుగు వద్ద చెక్‌డ్యాం నిండి మత్తడి పోస్తున్నాయి. చెరువులు, కుంటలు కింద సాగు చేసిన వరి కొతకు వచ్చింది. హార్వేస్టర్ సహకారంతో కోతలు కోస్తున్నారు. బావులు బోర్లలో నీరు పుష్కలంగా దొరుకుంది. నాటి పరిస్థితులను గుర్తు చేసుకుంటే భయంగా ఉందని, ప్రస్తుతం సంతోషంగా ఉన్నామని రైతులు చెబుతున్నారు.



దుబ్బతండాలో హార్వేస్టర్‌తో కొస్తున్న వరి

# శబరిమల వెళ్లేందుకు అద్దెకు ఆర్టీసీ బస్సులు

నర్సంపేట, నవంబర్ 4: శబరిమలకు వెళ్లే భక్తులకు అద్దెకు ఆర్టీసీ బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి శనివారం తెలిపారు. ఆర్టీసీ ఇటీవల 700లకు పైగా కొత్త సూపర్ లగ్జరీ బస్సులు సమకూర్చుకుందని, సుశిక్షితులైన డ్రైవర్లతో భద్రమైన ప్రయాణానికి అవకాశం కల్పిస్తున్నదని చెప్పారు. ఈ బస్సుల్లో టీవీ, సెల్‌ఫోన్ చార్జింగ్ పాయింట్లు ఉంటాయన్నారు. ఇద్దరు పదేళ్ల మణికంఠస్వాములు, ఇద్దరు వంట మనుషులు, సామగ్రి సర్దేందుకు ఒక మనిషికి సీటు ఉచితంగా పొందవచ్చన్నారు. ఒకటి, అంతకంటే ఎక్కువ బస్సులు బుక్ చేసిన గురుస్వామికి, బుక్ చేసిన వ్యక్తికి బస్సుపై రూ. 300 కమీషన్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. శబరిమలై వెళ్లి వచ్చే దారిలో ఇతర పుణ్యక్షేత్రాలను కూడా దర్శించుకోవచ్చని వివరించారు. పూర్తి వివరాలకు 9959226052 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.